


# డబ్బు కోసమేనా మీ చింత...?

**వేదగిరి రాంబాబు**

డబ్బు కోసమేనా మీ చింత...?

కాదు... కాదు... ఇంటి కోసం!

ఈ జంట నగరాల్లో సొంత ఇల్లనేది వుంటే నిశ్చింతగా జీవితాన్ని గడిపేయవచ్చు అనుకునే వాళ్ళలో నేనూ ఒకణ్ని!

అందుకనే 'మా ఆఫీసులో పని చేస్తున్న వాళ్ళకి ఇళ్ళు కట్టించి ఇస్తారు' అనగానే నేనూ ఆ హౌసింగ్ సొసైటీలో చేరిపోయాను. బాంక్ బాలన్సంతా వూడ్చి స్థలం కోసం కట్టేను.

'అమ్మయ్య! స్థలం దొరికింది. ఇల్లు కట్టుకోడానికి లోన్ ఇస్తారు. ఇల్లు కట్టుకోవడం ఇంత తేలిక అనుకోలేదు' ఆనంద పడిపోయాను.

ఆ ఆనందంలో ఆరునెలలు కరిగిపోయాయి.

'బెటర్‌మెంట్ చార్జెస్ కింద మరి కొంత కట్టాలి' అంటూ మా హౌసింగ్ సొసైటీ వాళ్ళు పంపిన సర్క్యులర్‌ని అందుకోగానే నా ఆనందానికి అడ్డు కట్ట పడింది. అయినా ఎలాగోలా ఈ డబ్బు కాస్తా కట్టేస్తే గొడవ వదిలిపోతుంది కదా! తెలిసిన వాళ్ళందరి దగ్గరా అప్పుచేసి మరీ ఆ డబ్బు కట్టేసాను.

మరో ఆరు నెలలు గడిచాయి.

మా హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. బెటర్‌మెంట్ చార్జెస్ పెరిగాయి కాబట్టి మళ్ళీ అందరూ తలా కొన్నివేలు కట్టాలన్నారు.

మొదటిసారి దాచుకున్న డబ్బు కట్టాం, రెండోసారి అప్పుచేసి కట్టాం. మరి ఇప్పుడెలా కట్టాలి? అందరి గుండెల్లోనూ రైళ్ళు పరుగెత్తాయి.


తప్పదు!

ఎలా?

ఇల్లనేదాన్ని ఎలాగోలా సమకూర్చుకుంటే కొన్ని సమస్యలు లేకుండా పోతాయనుకున్నా గానీ ఇలా కొత్త సమస్యలు వచ్చి పడతాయని వూహించలేదు.

ఏం చేయాలి?

ఇలా ఆలోచిస్తూ తల బద్దలు కొట్టుకుంటున్నపుడు వచ్చాడు శ్యామలరావు.




నా బాధనంతటినీ అతని ముందు వెళ్ళగక్కు కున్నాను. అతను కరిగిపోయాడు.

'డబ్బు కోసమేనా నీ చింత? నా దగ్గర వున్నది ఓ చక్కని చిట్కా!' అన్నాడు చిద్విలాసంగా.

అంతే! అతన్ని శరణు వేడాను.

"మరేం లేదు. బ్రెయిన్ వేవ్ సేవింగ్స్ కంపెనీ ఏజన్సీ తీసుకో..." అన్నాడు శ్రీకృష్ణ పరమాత్ముని ఫోజులో.

"అంటే..." నాకు అర్థం కాలేదు.

"డబ్బు అమితంగా సంపాదించడానికి ఇదో చక్కని మార్గము. ఈ బ్రెయిన్ వేవ్ ఏజన్సీ తీసుకున్న తర్వాతే నా అప్పుల్ని వదిలించుకోగలిగాను. కిందటి సంవత్సరంలో నా టార్గెట్ బిజినెస్ చేయడంతో ఈ సంవత్సరం ఆఫీసర్నయాను. ఇప్పుడు నేను కొందరు ఏజెంట్లని అపాయింట్ చేయవచ్చు" అన్నాడు ఎంప్లాయిమెంట్ ఆఫీసర్లా శ్యామ్రావ్.

ఒక్క సంవత్సరంలో అప్పులన్నింటినీ తీర్చేసుకో గలిగాడా!?

నా సందేహాన్ని గమనించి "మొదట సంవత్సరంలో అప్పులు తీర్చేసుకోవచ్చు. రెండో సంవత్సరంలో ఫ్లాటు కొనవచ్చు. మూడో సంవత్సరంలో వెహికిల్ కొనవచ్చు. నాల్గో సంవత్సరంలో ఇల్లు కట్టవచ్చు... త్వరలోనే పైసా అప్పు చేయకుండా నేనో ఫ్లాట్‌ని, రాజ్‌దూత్‌ని కొన బోతు న్నాను" అన్నాడు.

నా కళ్ళ ముందే శ్యామ్రావ్ అలా ఎదిగి పోతుంటే నేను వెర్రి వెధవలా అప్పుల పాలై జుట్టు పీక్కుంటూ కూర్చోవాలా? నో... వీల్లేదు! నే అతనితో సమానంగా సంపాదించా కానీ నాది గవర్నమెంటు ఉద్యోగ ఇలాంటి ఏజన్సీలు తీసుకోవచ్చా?

నా సందేహాన్ని శ్యామ్రావ్ ముం బయటపెట్టాను.

దానికి వాడు గట్టిగా నవ్వాడు.

"ఇంత అమాయకుడివేరా మనసుంటే మార్గమే లేదా? పేరుతోనే వెయ్యాల్సిన అవసరం ఏముంది! నీ భార్య పేరుతో ఏజెన్సీ తీసుకో... బిజినెస్సు నువ్వు చెయ్యి" చాలా సులభంగా నా అనుమానాన్ని కొ పారేసాడు.

ఇంతవరకూ పెళ్ళాల పేర్ల మీ కథలే రాయవచ్చు అనుకున్నా గానీ ఇ బిజినెస్సులూ చేయవచ్చనే విషయ నాకు అప్పుడే తెలిసింది.

వెంటనే మా ఆవిడ పేరుత శ్యామ్రావ్ దగ్గర బ్రెయిన్ వే కంపెనీ ఏజన్సీ తీసుకున్నా. హౌసిం బోర్డులో నేను కట్టాల్సిన మొత్తాన్ని అ తక్కువ వడ్డీకి అప్పుగా ఇప్పించాడ శ్యామ్రావ్.

ఇలా ప్రారంభమైన నా బిజినెస్ వ మొహమాట కారణంగా కుంట పడిందనే చెప్పాలి. కానీ ఎప్పటి కప్పుడ శ్యామ్రావ్ నన్ను హెచ్చరిస్తూ వున్నాడు – సంవత్సరం లోపల వాటా బిజినెస్‌ని చూపించాలని! అత పై ఆఫీసర్లు వచ్చినపుడల్లా నన్ను వాళ్ళ దగ్గరికి తీసుకెళ్ళేవాడు శ్యామ్రావ్. నాతో పాటు మరో నల్గురు ఏజెంట్లు న్నారు శ్యామ్రావ్‌కి. మా అందరికీ బిజినెస్ ఎలా చేయాలో బోధించి తలా ఓ కప్పు కాఫీ ఇచ్చి పంపేవారు. కేవలం ఈ బిజినెస్ వల్లే తాము వేలకి వేలు సంపాదించామని కూడా ఆశ పెట్టేవారు. ఆ ఆశ మాలో విపరీతమైన ప్రభావాన్ని చూపించేది.

చకచకా తెలిసిన వాళ్ళందర్నీ ఆ సేవింగ్స్ కంపెనీలో మెంబర్లుగా చేర్పించేసి కమీషన్ల మీద కమీషన్లు కొట్టేయాలని మనసు వువ్విళ్ళూరేది.

కనిపించిన వాడినల్లా బ్రెయిన్ వేవ్ సేవింగ్స్ కంపెనీలో మెంబరుగా చేర్చేయాలనే ఆత్రుత పెరగడంతో అందరూ కనిపించడం మానేసారు. మమ్మల్ని చూడగానే ఎక్కడి వాళ్ళక్కడ పరు గెత్తేసే వారు.

అసలే పబ్లిక్ రిలేషన్స్ ఎక్కువ వున్న వాణ్ని నేను. అంత తేలిగ్గా వదిలి పెడతానా? ఇళ్ళకి వెళ్ళి తిష్ట వేసి మరీ అందర్నీ పీడించసాగాను. ఈ

విషయంలో శ్యామ్రావ్ అండదండలు మాత్రం నాకెప్పుడూ వున్నాయి.


మొహమాటస్థుల్ని, నిజంగా 'సేవ్' చేసుకోవాలనుకున్నవాళ్ళని — నా సర్కిల్‌లో వున్న వాళ్ళందర్నీ మెంబర్లుగా చేసినా నా టార్గెట్ పూర్తికాలేదు. టార్గెట్ పూర్తయితేనే ప్రమోషన్! ప్రమోషన్ వస్తేనే ఆదాయం పెరిగేది!?

ఏం చెయ్యాలి?

ఇటీవల కాలంలో ఈ బ్రెయిన్ వేవ్ బిజినెస్ గురించి తప్ప మరో విషయాన్ని ఆలోచించడమే మానేసింది నా బ్రెయిన్. ఆఖరికి ఇంటి సంగతుల్ని కూడా!

ప్రమోషన్ రావాలంటే మరికొంత మంది పాలసీలు తీసుకునేట్లు చేయాలి! ఎలా?

మళ్ళీ శ్యామ్రావే వన్ను




ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు.

"పాలసీ తీసుకోవాలని వున్నా చేతిలో డబ్బు లేక వెనుకాడుతున్న వాళ్ళు ఎవరైనా వున్నారా నీ సర్కిల్‌లో!'' అడిగాడు శ్యామ్రావ్.

'నాకూ కట్టాలనే వుంది కానీ ఇన్నాళ్ళు పోతేగానీ డబ్బులు దొరకవు...' అంటూ తప్పించుకున్న వాళ్ళందరూ నా కంటి ముందు మెదిలారు.

"ఓ పదిమంది వుంటారు'' అన్నాను.

"అయితే వాళ్ళందరి ఇన్‌స్టాల్‌మెంట్స్ ముందు నువ్వు కట్టెయ్. తర్వాత నెమ్మదిగా వాళ్ళ దగ్గర వసూలు చేసుకోవచ్చు'' తాపీగా అన్నాడు శ్యామ్రావ్.

"నీ కేమన్నా మతి పోయిందా! వాళ్ళందరి డబ్బులూ కట్టడానికి నేనేమన్నా లక్షాధికారినా! అంత లక్షాధికారినే అయితే నేనీ ఏజన్సీలన్నీ ఎందుకు తీసుకుంటాను'' విపరీతమైన కోపం వచ్చింది నాకు.

"ఇలా అనుకుంటే నీ టార్గెట్‌ని నువ్వు వచ్చినా పూర్తి చెయ్యలేవు. నువ్వు చెయ్యాల్సిన బిజినెస్‌ని చెయ్యకపోతేనీకు ప్రమోషన్ రాదు. నీ ప్రమోషన్ ఆగిపోతే నా ప్రమోషనూ ఆగిపోతుంది...'' బాధగా అన్నాడు శ్యామ్రావ్.

"అదేమిటి!" అయోమయంగా అనిపించింది నాకు.

"అదంతే! ఇది ఒక పెద్ద సర్కిల్. నా ఏజంట్లు మీరందరూ ప్రమోట్ అయితేనే నాకు ప్రమోషన్ వచ్చేది. అందుకే మీ ప్రమోషన్ కోసం నేను పాటుపడాలి. తప్పదు. మీరు పాలసీ హోల్డర్లని ఎటాక్ చేస్తే, మేము **ఏజంట్లని ఎటాక్ చేయాలి. ఈ బాధలు నీకు వచ్చే సంవత్సరం అర్థమవుతాయిలే!**

ఇంతకీ ఆ పదిమంది సంతకాలని, వివరాలని నువ్వు తీసుకో. వాళ్ళ తాలూకు ఇన్‌స్టాల్‌మెంట్స్ ఎంత కట్టాలో అంతా నేను తెచ్చిస్తాను'' అంటూ నా మాట కూడా వినిపించుకోకుండా వెళ్ళిపోయాడు శ్యామ్రావ్.

నేను నెమ్మదిగా బయల్దేరి అందరి ఇళ్ళని చుట్టేసి, వాళ్ళందరి సంతకాలనీ, అప్లికేషన్ల మీద తీసుకువచ్చేసరికి తల ప్రాణం తోకకు వచ్చింది.


శ్యామ్రావ్ అన్నట్లుగానే అంత డబ్బుని తెచ్చిచ్చాడు.

చావు తప్పి కన్ను లొట్టబోయినట్లు సరిగ్గా డిపాజిట్ చెయ్యడానికి ఆఖరు రోజున కట్టాం. నాకు ప్రమోషన్ వచ్చింది. శ్యామ్రావ్‌కి ప్రమోషన్ వచ్చింది.

కథ ఇలా సుఖాంతంగా ముగిస్తే నేనసలు ఈ కథని రాయాల్సిన అవసరమే వుండేది కాదు.

అంతవరకూ ఆపద్బాంధవుడిలా కనిపించిన శ్యామ్రావ్ అపర కాబూలీవాలాలా కనిపించడం మొదలుపెట్టాడు.

**రోజూ మా యింటికి రావడం,**




ఇవాళేమైనా వసూళ్ళు అయ్యాయా అని అడగడం మొదలు పెట్టాడు.

అతను మా ఇంటికి వచ్చినంత తరచుగా నేను, బలవంతంగా బ్రెయిన్‌వేవ్ మెంబర్లని చేసిన వాళ్ళ ఇంటికి వెళ్ళలేక పోయేవాడ్ని! వెళ్ళినా కూడా వాళ్ళ ఇళ్ళల్లో ఇదివరకు నాకు లభించే ఆతిథ్యం లభించడం మానేసింది. నన్ను చూడగానే వాళ్ళ మొహాలు ఇబ్బంది కరంగా మారిపోయాయి. నాతో మామూలుగా మాట్లాడేటట్లు మాట్లాడడం కూడా తగ్గించేసారు. అయినా నాకు వాళ్ళింటి కెళ్ళడం తప్పేదికాదు!

శ్యామ్రావ్ మా ఇంటికి వచ్చినప్పుడల్లా నేను వాళ్ళందరి ఇళ్ళ చుట్టూ ఓ రౌండ్ వేయడం అలవాటు చేసుకున్నాను. కానీ అతి త్వరలోనే అర్థమైపోయింది — నేను శ్యామ్రావ్‌ని ఒక్కడ్నే తిట్టుకుంటే, నన్ను తిట్టుకునే వాళ్ళు పదిమంది పైన వున్నారు!

శ్యామ్రావ్ రోజూ మా ఇంటికి వస్తున్నాడు. నేను నా మిత్రులందరి ఇళ్ళు చుట్టూ తిరుగుతున్నాను...

నెల రోజులు గడిచిపోయాయి.

"ఇంక ఎన్నాళ్ళకి నువ్వు వాళ్ళ దగ్గర వసూలు చేస్తావ్? నాకు ఎప్పుడిస్తావ్?''
చిరాకు పడ్డాడు శ్యామ్రావ్.

"పాలసీ తీసుకునేంత వరకూ తీసుకో తీసుకోమని ప్రాణం తీసావ్. డబ్బు లేదంటే తర్వాత ఇవ్వండి నేను కట్టేస్తాను అంటూ మమ్మల్ని ఇరికించి, ఇలా అప్పులవాడిలా మా చుట్టూ తిరగడం న్యాయమా?'' నిలదీసారు నేను డబ్బు కట్టిన మిత్రులు.

డబ్బు ఇవ్వలేదని శ్యామ్రావ్ చిరాకు, డబ్బు అడిగానని వాళ్ళ చిరాకు.

మరో నెల గడిచింది.

శ్యామ్రావ్‌ని చూడగానే గుండెల్లో రైళ్ళు గుద్దుకోవడం ప్రారంభించాయ్.




నేను భయపడుతున్న రోజు రానే వచ్చింది.

"నువ్వసలు నా డబ్బు ఇస్తావా? ఇవ్వవా!'' నా ఇంట్లోనే నన్ను నిలదీసాడు శ్యామ్రావ్.

ఒక్క నెల రోజులు టైమియ్యమని

అతడ్ని ప్రాధేయపడ్డాను.

నెల ఇంతలో గడిచిపోయింది. నేను మాత్రం పది మందిలో ఇద్దరి దగ్గరే కట్టిన మొత్తాన్ని వసూలు చేసుకోగలిగాను. అందరి ఆగ్రహానికీ మాత్రం గురయ్యాను.

నా బాధ నాది. శ్యామ్రావ్ మాత్రం వీటిని పట్టించుకోవడం ఎప్పుడో మానేసాడు. ఇంటి మీద పడి గొడవ చేయసాగాడు, నువ్వింత మిత్రద్రోహివి అని అనుకోలేదంటూ!

ఇంట్లో పరువు పోయింది.

మా ఆవిడని బతిమాలి ఆవిడ గాజుల్ని తీసుకుని అమ్మేసి శ్యామ్రావ్ బాకీ తీర్చాను.

ప్రాణం కొద్దిగా కుదుటబడింది.

కానీ మర్నాటి నుంచే శ్యామ్రావ్ — నువ్వు హౌసింగ్ సొసైటీకి కట్టడానికి ఇచ్చిన డబ్బులు ఇవ్వమంటూ వత్తిడి తేవడం ప్రారంభించాడు.

మళ్ళీ వెళ్ళి మా ఆవిడని నీ గొలుసివ్వు నా అప్పు తీర్చుకుంటా నంటే 'నువ్వొద్దు, నీతో సంసారం వద్దు' అంటూ పుట్టింటికి లేచి చక్కాపోతుందేమోనని భయంతో మా ఆవిడ ముందు బయటపడలేదు.

సరిగ్గా ఇదే సమయంలో హౌసింగ్ సొసైటీ రెండో ఇన్స్టాల్మెంట్ కట్టడానికి ఎవరి దగ్గర అప్పులు చేసానో వాళ్ళందరూ 'మా డబ్బు...! మా డబ్బు...?' అంటూ వెంటపడడం ప్రారంభించారు.

చుట్టూ అప్పుల బాధ...

ఏం చెయ్యాలి.


బుర్ర బద్దలు కొట్టుకుంటున్నపుడు మా హౌసింగ్ సొసైటీ నుంచి నాల్గో సర్క్యులర్ వచ్చింది — మరో రెండు వేలు కడితే స్థలం మీ పేర రిజిస్టర్ చేస్తామని!

ఒక్కసారి మెదడంతా శూన్యమై పోయింది. ఆ శూన్యంలోంచే ఓ చక్కటి ఫ్లాష్ వచ్చింది.

వెంటనే హౌసింగ్ సొసైటీ ఆఫీసుకి వెళ్ళాను. 'నాకు ఇల్లు వద్దు, మెంబర్ షిప్పూ వద్దు. నా డబ్బు నా కిచ్చేయండి మొర్రో' అని అప్లికేషన్ పెట్టుకున్నాను.

ఆ డబ్బు రాగానే ముందు శ్యామ్రావ్ అప్పు తీర్చాను. తర్వాతే మిగతా వాళ్ళ గురించి ఆలోచించాను.

విచిత్రమేమిటంటే ముందు వాళ్ళకి చెప్పిన దానికన్నా ఎక్కువ కాలాన్ని తీసుకున్నానని అందరూ 'వడ్డీ' డిమాండ్ చేసారు. దాంతో హౌసింగ్ సొసైటీ నుంచి వెనక్కి తీసుకున్న ఆ డబ్బు అయిపోయినా అప్పు పూర్తిగా తీరలేదు. వాళ్ళతో విరోధం... అలాగే పాలసీలు తీసుకొమ్మని బలవంతం చేస్తూ ఎవరికెవరి కైతే డబ్బు కట్టానో వాళ్ళందరూ నేనెక్కడ ఆ డబ్బు అడుగుతానో అని తప్పించుకు తిరగసాగారు. మిగతా వాళ్ళల్లో నేనెక్కడ పాలసీ తీసుకొమ్మంటానో అని కొందరు, 'అప్పు' అడుగుతానేమోనని మరి కొందరు... ఇలా అందరూ నన్ను చూసి పారిపోతుంటే—ఇంత గొప్పవాడ్ని ఎందుకయ్యాను! హౌసింగ్ సొసైటీలో మెంబరుగా జేరడంవల్లనా? లేక బ్రెయిన్ వేవ్ ఏజంటు కావడం వల్లనా? బుర్ర బద్దలు కొట్టుకుంటూ బాధ పడడం నావంతైంది! *



### బ్రాందీ

రైలు వేగంగా వెళ్తోంది.

ఓ వ్యక్తి హడావుడిగా వచ్చి అడిగాడు "ప్రక్క కంపార్టుమెంటులో ఒక స్త్రీకి స్పృహ తప్పింది. ఎవరిదగ్గరైనా బ్రాంది వుంటే ఇవ్వండి."

కంపార్టుమెంట్లో ప్రయాణీకులు ఒకరి మొహం ఒకరు చూసుకున్నారు. ఒక యువకుడు సూట్కేస్ తీసి బాటిల్ అతని కిచ్చాడు.

ఆ వ్యక్తి వెంటనే బాటిల్ ఓపెన్ చేసి ఓ గుక్క మింగాడు.

"హమ్మయ్యా! ఇపుడు హాయిగా వుంది. ఇలాంటి దృశ్యాలు కళ్ళతో చూడలేను" అన్నాడు.

—కంబళి (ఆదోని)


**Tourist Services in North India**

మా స్వంత డీలక్స్/సూపర్ డీలక్స్ (Video) బస్సులు ఉత్తర భారత దేశమందలి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రాంతములు మరియు పుణ్యక్షేత్రములకు ఢిల్లీ నగరం, తాజ్ మహల్, హరిద్వార్, బృందావన్, ముస్సోరి, బదరీనాథ్, కేదార్నాథ్, హరిద్వార్, జైపూర్, సిమ్లా, కాశ్మీర్, శ్రీ నగర్, గుల్మార్గ్, పహల్గావ్, అమృతసర్, భాక్రానంగల్ మరియు చండీఘర్ నిర్ణీత రోజులలో ఢిల్లీ నుండి బయలు దేరును.

Available 35 Seater Super Delux Video Coaches on Contract for Groups
Our receipts are approved for LFC/LTC

అధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడుపబడుచున్న భోజన ఫలహారశాల మరియు విశ్రాంతి గృహమైన **హోటల్ సదరన్** (మా అనుబంధ సంస్థ)లో మీరు ఢిల్లీలో ఉన్నప్పుడు బస చేయవచ్చును.

**(40 Rooms With Attached Bath & Toilets, Halls For Groups, Colour T.V. Lift & P.C.O., With Moderate Tariff)**

వివరములకు :

**SOUTHERN TRAVELS (Regd.)**
**Winners of Transworld Gold Medal**
(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ)
**Arya Samaj Road, Karolbagh,**
**NEW DELHI — 110 005.**
Phones: 566724/725 & 568728
Madras Office Ph: 33493

SUVARNA



వైద్యంనుండి చక్కటి ఫలితాన్ని పొందండి

# తెల్లమచ్చలకు చికిత్స



తెల్లమచ్చలు నయంకాని వేమీ కాదు. సకాలంలో సరైన చికిత్స చేస్తే మిగిలిన జబ్బులలాగే ఇది కూడ నయంచేయొచ్చు. మా నిరంతర పరిశోధనల ఫలితంగా తెల్లమచ్చ (బొల్లి)ను నయం చేయటంలో మేము



విజయం సాధించాం. ఈ మందు ఎంత శక్తివంతమైందంటే ఎంత వేగంగా తగ్గిస్తుందంటే—ఉపయోగించిన వెంటనే చర్మం రంగు మారటం ప్రారంభిస్తుంది, కుదుళ్ళను నాశనం చేస్తుంది. మరియు చర్మం యొక్క సహజరంగును త్వరగా పునరుద్ధరిస్తుంది. ఇతర వైద్యులతో మీరు విసిగిపోయి వుంటే మా మందును ఒక్కసారి వాడినంతనే మీకు తృప్తి కలుగుతుంది. మీ జబ్బును గురించిన పూర్తి వివరాలు వ్రాసి మా ఉచిత సలహాను అడగండి.

ఈ వైద్యం కోసం మందును ఎవరైనా చేయవచ్చును.
విశ్వసనీయమైన ఫలితాన్ని చూచి మొదలెట్టండి.

**SRI AYURVEDIC PHARMACY (A B )**
**P.O. KATRI SARAI (GAYA)**